PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 198, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 08 - సెప్టెంబర్ - 2026 , వెల రూ.5/-

## వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం..
# ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

### 'వాటర్ మ్యాన్'గా ఎకనామిక్ టైమ్స్ కథనంపై హర్షం

- ★రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- ★సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- ★వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- ★కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- ★టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి: రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సాగునీటి రంగంపై తాను చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్టాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం మిగతా 2 లో

## గ్రామ నిధులు నేరుగా సర్పంచ్‌లకే
# ఇచ్చేలా కొత్త బిల్లు ప్రవేశపెడుతున్నాం

### సర్పంచ్‌లకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్.. త్వరలో కొత్త బిల్లు!

- ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విధానంలో మార్పులు
- ఒత్తిళ్లను తట్టుకుని దృఢంగా ఉండాలని సర్పంచ్‌లకు సూచన



హైదరాబాద్ : తెలంగాణలోని సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీపికబురు అందించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిధులు నేరుగా సర్పంచులకే మిగతా 2 లో




## తెలంగాణలో మళ్లీ వర్షాలు..
# 20 జిల్లాలకు అలర్ట్ జారీ

- తెలంగాణలో మళ్లీ ప్రారంభమైన వర్షాలు
- రాష్ట్రంలోని 20 జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక
- హైదరాబాద్ సహా 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

### విపక్షం గెలిస్తే రాహుల్‌కు ప్రధాని పదవిపై హక్కు ఉంటుంది: సీపీఎం నేత ఎంఏ బేబీ




- ప్రతిపక్ష నాయకుడిగా ఆయనకు ఆ హక్కు సహజంగా ఉంటుందన్న సీపీఎం నేత
- ప్రధాని ఎవరనేది ఎన్నికల తర్వాతే పార్టీలు నిర్ణయిస్తాయని స్పష్టీకరణ
- బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ ప్రధాన లక్ష్యమన్న బేబీ




### అమరావతిపై నాకు అభ్యంతరం లేదు.. మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు: విజయసాయిరెడ్డి

- ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాజధానిగా అంగీకరించాల్సిందేనన్న విజయసాయి
- రెడ్డి, కమ్మ సామాజికవర్గాల వారే సీఎంలుగా ఉండాలా అని ప్రశ్న
- తమ పార్టీలో 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తానని వెల్లడి

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా
# కేసీఆర్ భారీ ఉద్యమం

### ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్

- అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్.. భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు
- కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి
- అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2 లో

## మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం..
# డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్!

### డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు

- అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం
- స్టాలిన్, ఉదయనిధి, సెంథిల్ బాలాజీ పేర్లను పేర్కొంటూ విమర్శలు
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజల తీర్పును గౌరవించకపోవడంతోనే డీఎంకే ప్రతిపక్షంలో ఉందని వ్యాఖ్య



తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రతిపక్ష డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇవాళ అసెంబ్లీలో పోలీసు శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, డీఎంకే పాలనలో జరిగిన అవినీతిని, మిగతా 2 లో

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..
# కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

### తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం

- అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. మిగతా 2 లో




### నాయకులు అహంకారానికి దూరంగా ఉండాలి ఎంపీ రామ్మోహన్ నాయుడు

- ●నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్న రామ్మోహన్
- ●అభ్యర్థి ప్రవర్తన ఎన్నికల్లో 68.9% ప్రభావం చూపుతుందని వెల్లడి
- ●ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచన
- ●ఎంత ఎదిగినా అహంకారం దగ్గరకు రానీయవద్దని హితవు

## పన్నులు వసూలు చేయడం
# పవన్‌కు తెలుసు

పేపర్ మిల్లు వ్యవహారంపై స్పందించిన ఎంపీ పురందేశ్వరి




- పన్ను బకాయిలు మంత్రి పవన్ వసూలు చేస్తారన్న విశ్వాసం
- యాజమాన్యాలకు సామాజిక బాధ్యత ఉండాలని హితవు
- నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- స్థానిక ఎన్నికల్లో కూటమి సమన్వయంతో ముందుకెళ్తుందని వెల్లడి




### ప్రైవేటీకరణ అంటూ కథనాలు.. క్లారిటీ ఇచ్చిన ఇస్రో

- ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భారత అంతరిక్ష సంస్థ
- మా పాత్ర తగ్గదు, మరింత కీలకమవుతుందని స్పష్టీకరణ
- అధునాతన పరిశోధనలపై దృష్టి పెడతామన్న ఇస్రో
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికేనని వెల్లడి
- 2035 నాటికి భారతీయ అంతరిక్ష్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం

## శ్రీ కనకదుర్గమ్మ వారి అన్నదాన పథకానికి విరాళాలు అందజేత



విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):-విజయవాడలోని రామచంద్రానగర్ కు చెందిన శ్రీమతి వై. శివ కుమారి కుటుంబం సోమవారం శ్రీ కనకదుర్గమ్మ వారి అన్నప్రసాద పథకానికి రూ, 1,00,000/- విరాళాన్ని ఆలయ ఈవో వికె శీనా నాయక్ అందజేసారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.ఇదే సందర్బంలో విజయవాడ నాగార్జున నగర్ కు చెందిన జి. రామకృష్ణ, భీమవరంకు చెందిన వి. శ్రీకాంత్ వర్మ ల పేరిట చెరో లక్షరూపాయలు అన్న ప్రసాదం పథకాలకు విరాళంగా అందజేశారు.

## యాడికి మండల ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి

: ఎంపీడీవో విజ్ఞప్తి



యాడికి సెప్టెంబర్ 07 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఈ ఏడాది పడిన ఎల్‌నినో ప్రభావం వల్ల యాడికి మండల వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, దీనివల్ల భూగర్భ జలాలు విపరీతంగా అడుగంటి బోరుబావుల్లో నీటి మట్టాలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరరాజు ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి కాలం సమీపిస్తున్న కొద్దీ నీటి లభ్యత తగ్గిపోతోందని, ఇప్పటినుంచే ప్రజలు జాగ్రత్తలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో మండలంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మండల ప్రజలందరూ నీటి వినియోగం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అవసరమైనంత మేరకే నీటిని వాడుకుంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయవద్దని పిలుపునిచ్చారు. ఇంటి అవసరాలకు, పశువుల దాహార్తికి నీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ పద్ధతులు పాటిస్తూ, పంచాయతీ యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఎంపీడీవో ఆ ప్రకటనలో కోరారు...

## ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లకు శ్రీకారం

: ఎంపీడీవో వీర రాజు



యాడికి సెప్టెంబర్ 07 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 2026' పథకంలో భాగంగా కొత్త పెన్షన్ల దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని యాడికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వీరరాజు తెలిపారు. మండల పరిధిలోని అర్హులైన ప్రజలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తుల స్వీకరణ, ఆన్ లైన్ రిజిస్ట్రేషన్, ఈ-కేవైసీ ప్రక్రియలు ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అనంతరం 17 నుంచి 21 వరకు అర్హతల పరిశీలన, 22 నుంచి 24 వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి, 25 మరియు 26 తేదీలలో ప్రభుత్వ ఆమోదానికి పంపుతామని వివరించారు.గ్రామీణ ప్రాంతాల వారికి నెలకు ?10,000, పట్టణ ప్రాంతాల వారికి ?12,000 లోపు కుటుంబ ఆదాయం ఉండాలని నిబంధన విధించినట్లు ఎంపీడీవో తెలిపారు. మాగాణి భూమి 3 ఎకరాలు లేదా మెట్ట భూమి 10 ఎకరాల లోపు ఉండాలని పేర్కొన్నారు. నాలుగు చక్రాల వాహనం ఉన్నవారు అనర్హులని, అయితే టాక్సీలు, ట్రాక్టర్లు, ఆటోలకు మినహాయింపు ఉందని స్పష్టం చేశారు. సాధారణంగా ఒక కుటుంబానికి ఒకే పెన్షన్ మంజూరు చేస్తారని, కానీ 80 శాతానికి పైగా వైకల్యం ఉన్నవారు, డయాలసిస్, ఆర్ట్ బాధితులకు ఈ నియమం నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు.వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి వృద్ధాప్య పింఛన్ కు 60 ఏళ్లు (ఎస్టీలకు 50 ఏళ్లు), వితంతువులు మరియు ట్రాన్స్ జెండర్లకు 18 ఏళ్లు, ఒంటరి మహిళలు, చేనేత, మత్స్యకార, డప్పు కళాకారులు, కల్లు గీత కార్మికులకు 50 ఏళ్లు, సంప్రదాయ చెప్పుల తయారీదారులకు 40 ఏళ్లు వయోపరిమితిగా నిర్ణయించామని తెలిపారు. దివ్యాంగులు 40 శాతానికి పైగా వైకల్య ధ్రువీకరణ (సదరం) కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు, ఆదాయం, వయస్సు మరియు సంబంధిత కేటగిరీ ధ్రువీకరణ పత్రాలతో తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులు అందజేయాలని ఎంపీడీవో వీరరాజు తెలియజేశారు..

## ఘనంగా టిడిపి నేత బుగ్గయ్య చౌదరి జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన బల్లాపల్లవి



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 07 నేటి శుభోదయ:టిడిపి రాష్ట్ర కార్యదర్శి టిడిపి సీనియర్ నేత బుగ్గయ్య చౌదరి జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలోని ఆయన స్వగృహంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బుగ్గయ్య చౌదరి కేకును కట్ చేసి అందరికీ అందజేశారు. వాటర్ మిలన్ కాయను కట్ చేసి బుగ్గయ్య చౌదరికి చైర్ పర్సన్ బల్లా పల్లవి అందజేశారు. శాలువాతో సత్కరించి బుగ్గయ్య చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుగ్గయ్య చౌదరి టిడిపికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. 1982 లో నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీకి సేవలు అందజేశారని ఆమె గుర్తు చేశారు. ఎంతోమంది నాయకులు కార్యకర్తలు టిడిపికి సపోర్ట్ చేయడం వల్లే తెలుగుదేశం పార్టీకి 164 సీట్లను 2024 లో గెలిపించారని ఆమె తెలియజేశారు.బర్త్డే విషెస్ తెలిపిన వారిలో టౌన్ బ్యాంక్ చైర్మన్ జే ఎల్ మురళి,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మున్వర్ ,గంగవరం బుజ్జి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# “ప్రధాని మోడీ 25ఏళ్ల పాలన -ప్రజాసేవా కార్యక్రమాలు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకరరెడ్డి దిశా నిర్దేశం”




తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 7 (నేటి -శుభోదయ) ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం,25 ఏళ్ల పరిపాలన పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని వాడవాడలా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్ రెడ్డి కోరారు. తాడేపల్లిగూడెం మాగంటి ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమితులైన ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ) జిల్లా కార్యవర్గ సమావేశం, సేవా సంకల్పం అభియాన్ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. సేవా సంకల్ప రాష్ట్ర ఇంచార్జ్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గొప్ప నేత నరేంద్ర మోడీ జన్మదినశీ, పరిపాలన రాజతోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా సేవా కార్యక్రమాలు సేవా సంకల్ప అభియాన్ పేరిట నెల రోజులు పాటు గ్రామ గ్రామాన వాడవాడల, పట్టణాలు నగరాల్లో వార్డుల్లో సమర్ధంగా నిర్వహించాలని బిజెపి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న 11 కార్యక్రమాలు రెండు కార్యక్రమాలు రాష్ట్రస్థాయి కార్యక్రమాలు కాగ మిగిలిన కార్యక్రమాలను నాయకులు కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి సమన్వయంతో నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను హై స్కూల్లో విద్యార్థులకు నిర్వహించాలనిఅన్నారు. ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీని ఆశీర్వాదిస్తూ ఆశీర్వాద జ్యోతి కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరాలన్నారు. ఇదేవిధంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో నిర్దేశించిన అన్ని సేవా కార్యక్రమాలను తప్పనిసరిగా అమలు జరిగాలా శ్రద్ధ వహించాలని అన్నారు. సభాధ్యక్షురాలు బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినశీపూడి శ్రీదేవి మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర నాయకత్వాలు నిర్దేశించిన మేరకు సేవా సంకల్ప కార్యక్రమం జిల్లా అంతట నిర్వహించేలా స్థానిక నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ఇన్చార్జి రేలంగి శ్రీదేవి,ఈతకోట తాతాజీ, మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేదు విధంగా నరేంద్ర మోడీ పరిపాలన రజితోత్సవం జన్మదిన శుభాకాంక్షలు లు సేవా సంకల్ప అభియాన్ పేరిట ప్రజా సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం హార్షణీయమన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ముళ్ళపూడి రేణుక మాట్లాడుతూ నరేంద్ర మోడీ పరిపాలన రైతు దినోత్సవం జన్మదిన సందర్భంగా గ్రామ గ్రామాన వార్డులలోను బూత్ స్థాయిలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాయిత సురేంద్ర, ఎన్టీ ఆర్ జిల్లా ఇంచార్జి నార్నె తాతాజీ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తోట గంగరాజు, అధికార ప్రతినిధి ఉన్నమట్ల కబర్ది,జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ వర్మ,దత్తు ప్రసాద్,పెరిచర్ల సుభాష్ రాజు,జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రి ప్రభాకర బాలాజీ, కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వర రావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ, గూడెం పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్, పెంటపాడు మండల అధ్యక్షులు ఇమ్మంది శ్రీనివాస్, గూడెం రూరల్ మండలం అధ్యక్షులు సమయమంతుల కాశి, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా బాధ్యులు జిల్లా నలుమూలల నుంచి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, మోర్చాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

## కళాశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

-కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గావతి



విజయవాడ,సెప్టెంబర్ 7 నేటి శుభోదయ: ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని డిగ్రీ, జూనియర్ కళాశాల స్టూడెంట్ యూనియన్ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి .వి . దుర్గావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ . పద్మజ పలువురు అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.కళాశాలలో 25 సంవత్సరాల సుదీర్ఘ సేవను పూర్తి చేసిన అధ్యాపకులను ఈ కార్యక్రమంలో సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, కళాశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు అందించిన సేవలను కొనియాడారు. వారి అంతులేని సేవలు




స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులకు భోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఉపాధ్యాయుల వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని ఆనందోత్సాహాలతో ఉపాధ్యాయ దినోత్సవాన్ని విజయవంతంగా జరిపారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు.

**-4 నెలల 15 రోజులకు రూ.5,64వేలు ఆదాయం**

**-ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు, 9 రోజుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి.**

**-ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని చైర్మన్ రాజేష్ పిలుపు**



గుడివాడ, సెప్టెంబర్ 7 నేటి శుభోదయ : శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుధాకర్ పర్యవేక్షణలో సోమవారం నిర్వహించారు.దేవస్థాన ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆధ్యాత్మిక సంఘాల ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం హుండీలోని కానుకలను లెక్కించారు.లెక్కింపు అనంతరం వివరాలను ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్ వెల్లడించారు. నాలుగు నెలల 15 రోజుల కాలంలో భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.5లక్షల 64 వేల 55 రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి గణపతి నవరాత్ర మహోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయంలో ఉత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని చైర్మన్ రాజేష్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో ప్రత్యేకంగా చలువ పందిళ్లను ఏర్పాటు చేయడంతో పాటు, తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న సాంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు.గణపతి నవరాత్ర మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని సాయన రాజేష్ కోరారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, ఆధ్యాత్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోసుపల్లి శారద, గొంతుపుల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి, ఆలయ సిబ్బంది నారాయణ, దేవాదాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సబ్సిడీపై పశుగ్రాస దాణా పంపిణీ



యాడికి సెప్టెంబర్ 07 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ప్రభుత్వం పశుపోషకులను ప్రోత్సహించేందుకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణాను పంపిణీ చేయనున్నట్లు యాడికి పశు వైద్యాధికారిని ఎం విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పశుపోషకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ నెల 8వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు యాడికి ఎంపీడీవో కార్యాలయం వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ దాణా బస్తాల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. మార్కెట్‌లో రూ.1110 విలువ చేసే 50 కేజీల దాణా బస్తాను రైతులకు రూ.555 లకే అందించనున్నారు. ఒక రైతుకు ఒక దాణా బస్తా మాత్రమే కేటాయించడం జరుగుతుంది. లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకువచ్చి సబ్సిడీ దాణాను పొందవలసిందిగా అధికారి కోరారు.

## డిజే, లౌడ్ స్పీకర్లకు అనుమతి తప్పనిసరి

-హెచ్చరించిన డి. ఎస్. పి. పాలా శ్రీనివాస్



గుడివాడ, సెప్టెంబర్ 7 నేటి శుభోదయ: గుడివాడ డివిజన్ పరిధిలో ప్రజా ర్యాలీలు, సమావేశాలు మరియు ఇతర బహిరంగ కార్యక్రమాల సందర్భంగా ప్రజా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు శబ్ద కాలుష్య నియంత్రణ దృష్ట్యా కార్యక్రమ నిర్వాహకులు, డీజే నిర్వాహకులు మరియు ప్రజలకు క్రింది సూచనలు జారీ చేయడం జరిగిందని డి. ఎస్. పి. పాలా శ్రీనివాస్ అన్నారు. సోమవారం డి. ఎస్. పి. కార్యాలయంలో నిర్వహించిన అధికారుల, నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతూ రెచ్చగొట్టే, మత, కుల లేదా వర్గ విద్వేషాలను ప్రేరేపించే పాటలు, ప్రసంగాలు, నినాదాలు లేదా ఇతర కంటెంట్‌ను డీజే /సౌండ్ సిస్టమ్ ద్వారా ప్రసారం చేయరాదన్నారు.డీజే /లౌడ్‌స్పీకర్ వినియోగానికి ముందస్తు అనుమతి తప్పనిసరని, అనుమతి లేకుండా లేదా అనుమతి నిబంధనలకు విరుద్ధంగా వి...

## జిల్లాలో మంచినీటి సమస్య తలెత్తరాదు

**వ్యవసాయ అధికారులు ఈ-పంట నమోదు 100% పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 7 నేటి శుభోదయ:ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో జిల్లాలో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకూడదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆర్డబ్ల్యూఎస్, డ్వామా, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో జిల్లాలో ఎక్కడ కూడా మంచినీటి సమస్య తలెత్తకూడదని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అన్ని మండలాల ఎంపీడీవోలకు అన్ని సంక్షేమ వసతిగృహాల డిడిలకు సూచించారు. ఎల్ నినో పరిస్థితుల ప్రభావంతో ప్రస్తుతం వర్షాలు పడే అవకాశం లేదన్నారు. ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకొని జిల్లాలో మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడైనా మంచినీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, ఏపీ మోడల్ స్కూల్స్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మరియు ప్లాంటేషన్ కార్యక్రమానికి సంబంధించి మీకు ఇచ్చిన టార్గెట్ నెల రోజుల లోపల పూర్తి చేయాలన్నారు. వి బి జి రామ్ జి పథకం ద్వారా జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించి జిల్లాకు కేటాయించిన టార్గెట్ పూర్తి చేయాలన్నారు. విబిజి రాంజీ పథకంలో ఎస్సీ ఎస్టీలకు 100% పనులు కల్పించాలన్నారు. ఐ గాట్ కర్మయోగి కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేసేందుకు ప్రతి ఉద్యోగి ఐగాట్ కర్మయోగి కోర్సులు పూర్తి చేసే విధంగా సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో చాలా వరకు పంటలు దెబ్బతినే అవకాశం ఉందని ఈ విషయాన్ని అన్ని మండలాల మండల వ్యవసాయ శాఖ అధికారులు దృష్టిలో ఉంచుకొని రైతులు వేసిన ప్రతి పంట 100% ఈ పంట నమోదు చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి సాలు రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి శైలజ, ఉద్యానవన శాఖ ఏడి ఉమాదేవి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు లీడర్షిప్ కాంక్లేవ్ లో పాల్గొనడం అదృష్టం

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, సెప్టెంబర్ 7, నేటి శుభోదయ ::: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన లీడర్షిప్ కాంక్లేవ్‌లో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.తెలుగుదేశం పార్టీ బలోపేతం, రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం, కూటమి ఐక్యత, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విలువైన మార్గనిర్దేశం అందించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## యూఏటీ యాప్‌లోనే పురుగుమందుల విక్రయాలు నిర్వహించాలి

**డీలర్లకు శిక్షణలో ఏడీఏ జగదీశ్వరరెడ్డి సూచన**



మాచర్ల, సెప్టెంబర్ 7: నేటి శుభోదయ: పురుగుమందుల డీలర్లు యూఏటీ (ఖాూ) యాప్‌పై పూర్తి అవగాహన పెంచుకుని, ఇకపై ఆన్‌లైన్ విధానంలోనే పురుగుమందుల విక్రయాలను నిర్వహించాలని మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వరరెడ్డి సూచించారు. మాచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం మాచర్ల సబ్‌డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల పురుగుమందుల డీలర్లకు యూఏటీ యాప్‌లో విక్రయాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు పురుగుమందుల విక్రయాల్లో పారదర్శకత, పర్యవేక్షణ కోసం ఆన్‌లైన్ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. డీలర్లు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి, నిబంధనల ప్రకారం విక్రయాలను నమోదు చేయాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్, వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి టి. బాలాజీ గంగాధర్ డీలర్లకు యూఏటీ యాప్ ద్వారా ఆన్‌లైన్ విక్రయాల నమోదు విధానాన్ని వివరించారు. యాప్ వినియోగంలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేశారు.కార్యక్రమంలో మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి. పాపకుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ, ఎంపీఈవోలు జి. ప్రతాప్, ఎం. రాంబాబు నాయక్‌తో పాటు మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల మండలాలకు చెందిన పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**-- మాచర్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు**



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 07; నేటి శుభోదయ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మాచర్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడంతోపాటు రెండు డీఏలను ప్రకటించడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు పలు సమస్యలు ఎదుర్కొన్నారని విమర్శించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనేతర విధుల్లో వినియోగించడం, జీతాల చెల్లింపుల్లో జాప్యం వంటి అంశాలతో ఉద్యోగ వర్గాలు ఇబ్బందులు పడ్డాయని అన్నారు. నెల ప్రారంభమైనా జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి గతంలో ఉండేదని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఉద్యోగ కుటుంబాల్లో భరోసా కల్పించిందని మల్లికార్జునరావు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వ వ్యవస్థకు వెన్నెముకగా భావించి వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 12వ పీఆర్సీ ఏర్పాటు, రెండు డీఏల ప్రకటన వంటి నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితోపాటు ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఉద్యోగులం ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.

## మహిళల భద్రతపై
## అవగాహనతోనే సైబర్ నేరాలకు చెక్ ఎస్సై షరీఫ్.

**ఇందుకూరు లో పోలీసుల అవగాహన సదస్సు.. బాల్య వివాహాలు, రోడ్డు భద్రతపై సూచనలు.**




నేటి శుభోదయం సెప్టెంబరు 7. దేవీపట్నం :మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దేవీపట్నం ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సూచించారు. పోలవరం జిల్లా ఇందుకూరు గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా చర్యలు, బాల్య వివాహాల నిరోధం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సైబర్ నేరగాళ్ల మోసాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.మహిళలు, బాలికలు ఏదైనా ఇబ్బందిని ఎదుర్కొంటే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల బాలికల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. బాల్య వివాహాల సమాచారం తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ పెట్టుకోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వినియోగించకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని షరీఫ్ తెలిపారు. గ్రామస్తులు, యువత, మహిళలు పోలీసుల తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ణ రెడ్డి**



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 07 నేటి శుభోదయ- రైతులకు అవసరమైన విద్యుత్ కొనుగోలు చేయడానికి డబ్బులు లేవని అధికారులు చెప్పడం ఆందోళనకరం అని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో రైతులకు సంబంధించిన సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం సోమవారం అందజేశారు.ప్రస్తుత కరువు, సాగునీరు, తాగునీరు, విద్యుత్ సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.పేరూర్ డ్యామ్‌కు నీరు నింపి, రైతులకు తగినంత విద్యుత్ అందించి, కరువు పరిస్థితుల్లో రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.చాలా సంవత్సరాల తర్వాత రైతులు సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నాలు చేసే పరిస్థితిని మనం చూస్తున్నాం. రైతులు ఇలా రోడ్డెక్కి తమ సమస్యల కోసం పోరాడాల్సిన పరిస్థితి గతంలో ఎప్పుడూ కనిపించలేదు.మహానేత డాక్టర్ వైఎస్సార్ రైతులకు ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా 7 గంటల విద్యుత్‌ను అందించే విధానాన్ని తీసుకొచ్చారు అని ప్రకాష్ రెడ్డి తెలియజేశారు.ఆ తర్వాత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దానిని 9 గంటలకు పెంచారు. కానీ నేడు రైతులకు అవసరమైన విద్యుత్ కూడా అందని పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.రైతుకు పార్టీ ఉండదు. రైతు పండించిన పంట పండితే అది ఏ పార్టీకి చెందిన వారైనా, ఏ కులానికి చెందిన వారైనా, ఏ గ్రామానికి చెందిన వారైనా అందరికీ పండుగే. పంట పండకపోతే మాత్రం ప్రతి రైతు నష్టపోతాడు.ఇప్పటికీ కొంతమేర భూగర్భ జలాలు అందుబాటులో ఉండటంతో సాగు చేసుకోవచ్చని ఆశతో ఉన్న గ్రామాల్లో రైతులు పంటలు వేశారు. అయితే పంటలు వేయవద్దని ప్రభుత్వం మూడు నెలలుగా చెబుతున్నప్పటికీ, ఆ హెచ్చరికలు ఎందుకు సకాలంలో అమలు కాలేదు? ఫిబ్రవరి నెలలోనే దీనిపై తొలి హెచ్చరిక వచ్చినప్పటికీ ప్రభుత్వం ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాప్తాడు నియోజకవర్గంలోని అతిపెద్ద జలాశయం పే రూరు డ్యామ్‌కు నీరు నింపాలని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లోనే జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశాం.రాబోయే రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోయినా పెరూరు డ్యామ్‌ను నింపితే సుమారు 2 టీఎంసీల నీటితో రెండు నుంచి మూడు సంవత్సరాల పాటు రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చు. వర్షాలు రాకపోయినా 40--50 వేల ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించవచ్చని,అయితే స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత కి చెప్పినా, కలెక్టర్ కి చెప్పినా, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పేరూరు డ్యామ్‌కు నీరు నింపే విషయంలో సరైన చర్యలు ఎందుకు తీసుకోలేదు అని ప్రశ్నించారు.కాలువలకు లైనింగ్ చేస్తే భూగర్భ జలాలు ఇంకిపోయే ప్రమాదం ఉందని రైతులు, నిపుణులు హెచ్చరించినా వాటిని పట్టించుకోకుండా కాలువలకు లైనింగ్ పనులు చేపట్టారు.దీని వల్ల జిల్లాలోని రైతులకు అన్యాయం జరిగింది. ముఖ్యంగా హిందూపురం పార్లమెంట్ పరిధిలోని రైతులు కూడా ఈ ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారు.పీఏబీఆర్ కుడి కాలువ కింద అనంతపురం రూరల్, కుదేరు, ఆత్మకూరు, తాడిమర్రి, ధర్మవరం, కనగానపల్లి మండలాలు ఉన్నాయి. అయితే ఆయా ప్రాంతాలకు అవసరమైన స్థాయిలో నీరు అందిన పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. హెచ్ ఎల్ సిహంద్రీనీవా ద్వారా 16 టీఎంసీలకు మించి నీరు వచ్చిన పరిస్థితి లేదని కలెక్టర్ గారు చెబుతున్నారు.అయితే గతంలో 52 టీఎంసీల నీటిని తీసుకొస్తామని చెప్పిన పెద్దమనుషులు ఆ నీటిని ఎక్కడికి తీసుకొచ్చారు రిజర్వాయర్లలో ఉందా చెరువుల్లో ఉందా అనే విషయాన్ని ప్రజలకు, రైతులకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.అధికారులకు అవగాహన ఉంది. వర్షాలు పడకపోతే పరిస్థితి ఇలాగే ఉంటుందని తెలుసు. మరి అలాంటి పరిస్థితి ఉంటుందని తెలిసి కాలువలకు లైనింగ్ ఎందుకు చేశారు? పేరూరు డ్యామ్‌కు నీరు ఎందుకు నింపలేదు అని ప్రశ్నించారుఅనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో భూగర్భ జలాల ఆధారంగా సాగు చేస్తున్న రైతులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సబ్‌స్టేషన్ల నుంచి కనీసం 300 వోల్టుల విద్యుత్ రావాల్సిన చోట 100--150 వోల్టులు మాత్రమే వస్తున్నాయి. దీంతో రైతుల మోటార్లు కాలిపోతున్నాయి.మూడు అంగుళాల నీరు రావాల్సిన చోట అర అంగుళం నీరు కూడా రాని పరిస్థితి నెలకొంది. ఇది సాధారణ సమస్య కాదు. రైతుల జీవనాధారాన్నే దెబ్బతీస్తున్న తీవ్రమైన సంక్షోభం.విద్యుత్ శాఖ అధికారులు, ట్రాన్స్ కో అధికారులు తమకు విద్యుత్ కొరత ఉందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు.అమరావతి కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి డబ్బులు ఉంటాయి. కానీ రైతులకు విద్యుత్ కొనుగోలు చేసి ఇవ్వడానికి డబ్బులు లేవా అని ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



## ఈనెల 8, 9వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్
## తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి జిల్లా పర్యటన

**- చైర్మన్ తో పాటు 5 మంది సభ్యులు పి..వెంకటప్ప, జి.సునీత, కె.లక్ష్మీ, కె.సాయిరాం, కె.మల్లేశ్వరరావు జిల్లాకు రాక..-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 07 : నేటి శుభోదయ : ఈనెల 8, 9వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్ తో పాటు 5 మంది సభ్యులు జిల్లాకు వస్తున్నారన్నారు.చైర్మన్ తో పాటు సభ్యులు 1. పి.వెంకటప్ప, 2. జి.సునీత, 3. కె.లక్ష్మీ, 4. కె.సాయిరాం, 5. కె.మల్లేశ్వరరావు జిల్లాకు వస్తున్నారని తెలిపారు.ఈనెల 8వ తేదీన రాత్రి షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్, సభ్యులు అనంతపురములోని ఆర్‌డబి గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రికి బస చేస్తారు. ఈనెల 9వ తేదీన ఉదయం 08.30 నుండి ఉదయం 09.30 గంటల వరకు గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు మరియు గిరిజనులతో అర్జీలను స్వీకరిస్తారు. ఉదయం 09.30 గంటలకు ఆర్‌డబి గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి 09:45 గంటలకు అనంతపురం నగరంలోని ఏకలవ్య విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడ 10 గంటల వరకు ఏకలవ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించడం చేస్తారు. ఉదయం 10 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 10:45 గంటలకు పామిడి మండలం పాలెం తండా రోడ్డుకు చేరుకుంటారు. ఉదయం 10:45 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు పామిడి మండలం, పాలెం తాండా గిరిజన ప్రజలతో సంభాషణ మరియు సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 02:00 గంటలకు పామిడి మండలం, పాలెం తాండా నుంచి బయలుదేరి అనంతపురం కలెక్టరేట్ కు చేరుకుంటారు. అనంతపురం కలెక్టరేట్ లో మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు జిల్లా కలెక్టర్, ఎస్.పిలతో పాటు జిల్లా స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 05:00 గంటలకు కలెక్టరేట్ నుంచి బయలుదేరి అనంతపురము ఆర్‌బి గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు.

## అనుమతి లేకుండా.. మండపం వద్దు!
## 'గణేష్ ఉత్సవ్' పోర్టల్‌లో ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి



చిత్తూరు, సెప్టెంబర్ 7,(నేటి శుభోదయ) : వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని పూతలపట్టు సీఐ తిమ్మయ్య సూచించారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన 'గణేష్ ఉత్సవ్' (ఘ్నుఅవంష్ఠఖ్యిఇ.అవ్) ఆన్‌లైన్ సింగిల్ విండో పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరవుతాయని తెలిపారు. ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## జిల్లా కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షునిగా మోటేపల్లి
## చంద్రశేఖర్ ఎన్నిక పట్ల పులి శ్రీరాములు హర్షం



ఏలూరు, సెప్టెంబరు 7, నేటి శుభోదయ :: ఏలూరు జిల్లా కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు గా మోటేపల్లి చంద్రశేఖర్ ఎన్నిక పట్ల కాపుసంక్షేమ సేవాసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు. ముక్కుసూటి తనానికి , నాయకత్వ పటిమ కు,నిబద్ధతకూ పేరుగాంచిన మోటేపల్లి నాయకత్వంలో కాంట్రాక్టర్ల సంక్షేమానికి ఐక్యత కు పాటుపడుతూ ప్రభుత్వానికి కాంట్రాక్టర్ల కు వారధిగా నిలబడగలరన్న ఆశాభావాన్ని పులి శ్రీరాములు వెలిబుచ్చారు.

## నిన్న వాయిదా... నేడు హడావుడిగా గ్రామసభ

**పోశంవారిపల్లిలో ఆదివారం ఉదయం నిర్వహణ**



పులిచెర్ల, సెప్టెంబర్ 6 (నేటి శుభోదయ) : పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ ఓటర్ల జాబితా ప్రకటించేందుకు శనివారం జరగాల్సిన గ్రామసభ వాయిదా పడగా.. అధికారులు ఆదివారం ఉదయం హడావుడిగా గ్రామసభ నిర్వహించారు. పులిచెర్ల మండలం పోశంవారిపల్లిలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామసభ నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ ఓటర్ల జాబితాను ప్రకటించాల్సి ఉంది. అయితే గ్రామస్తులకు ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామసభకు ఎవరూ హాజరుకాకపోవడంతో సభ వాయిదా పడింది. ఈ విషయంపై 'నేటి శుభోదయ'లో కథనం ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు స్పందించారు. ఆదివారం ఉదయం పోశంవారిపల్లిలో గ్రామసభ ఏర్పాటు చేసి రిజర్వేషన్‌కు సంబంధించిన ఓటర్ల జాబితాను ప్రకటించారు. అధికారులు, స్థానికులు గ్రామసభకు హాజరయ్యారు. శనివారం జరగాల్సిన సభకు సంబంధించి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, నిర్ణీత సమయానికి కాకుండా అధికారులు ఆలస్యంగా గ్రామానికి చేరుకోవడం వంటి అంశాలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. కథనం వెలువడిన మరుసటి రోజే గ్రామసభ నిర్వహించడంతో స్థానికంగా ఆసక్తి నెలకొంది.

## 11న ఉచిత ఆయుర్వేద అవగాహన
## సదస్సు మరియు ఆయుర్వేద శిబిరం



ఒంగోలు, సెప్టెంబర్ 7, నేటి శుభోదయ ::: సెప్టెంబర్ 11వ తేదీన ఒంగోలు నగరంలో కేశవస్వామి పేట శివకేశవ ఆలయ ప్రాంగణం లో గల బిఎంఆర్ కళ్యాణ మండపంలో సాయంత్రం 5 గంటల నుంచి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం, సదస్సు జరుగుతుంది. ఏపీ ప్రభుత్వం ఆయుష్ శాఖ సమర్పిస్తున్న, డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శేఖర్ రాజుల ఆదేశాలతో నిర్వహిస్తున్న ఈ ఆయుర్వేద శిబిరంలో సీనియర్ వైద్యులు డా. ఎం. భ్రమరాంబ వ్యాధిగ్రస్తులను పరీక్షించి, నివారణ ఉపాయాలు తెలిపి, ఆయుర్వేద మందులు ఉచితముగా ఇస్తారని తెలిపారు. ఈ సదావకాశమును ఒంగోలు, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించు కోవలసినదిగా కార్యక్రమ నిర్వహణ చేపట్టిన విశ్వహిందూ పరిషత్, శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటి, ఒంగోలు, వాసవి విద్యనిధి ఆర్యవైశ్య బాలుర వసతి హాస్టల్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు కరపత్రాలను ఒంగోలు సీతారాంపురం లోని వాసవి ఆర్యవైశ్య బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశములో సీనియర్ ఆయుర్వేద వైద్యులు ఎం. భ్రమరాంబ ఆవిష్కరించారు.వాసవి ఆర్యవైశ్య బాలుర వసతి గృహం కోశాధికారి నూనె రామాంజనేయులు, శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, ధనిశెట్టి రామునాయుడు, ఎంవిఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9246468564 నంబర్ లో సంప్రదించవలసినదిగా కోరారు.



## విద్య మాత్రమే అభివృద్ధికి జీవనాడి

**కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ కన్నె బేబీ**




విస్సన్నపేట : శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండలంలోని పలు మారుమూల గ్రామలో ఉండే విద్యార్థినీ విద్యార్థులు చదువుకోవటానికి ఆర్థిక స్తోమత లేక బడి బయట ఉండటాన్ని చూసి చలించిపోయిన కార్డ్స్ సంస్థ వారు బాలబాట ద్వారా ఎందరికో విద్యను అందిస్తూ విద్య యొక్క ఆవశ్యకతను తల్లి దండ్రులకు వివరిస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులు అందించి బావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలనే శంకల్పంతో కొన్ని వేల మంది చిన్నారుల భవితకు సంస్థ నుండి సహాయ సహకారాలు అందిస్తూ అక్కున చేర్చుకొని కార్డ్స్ సంస్థ బడి బాట ద్వారా ఈ ప్రాంతానికి చెందిన చిన్నారులకు సంస్థ డైరెక్టర్ కన్నె బేబీ చేస్తున్న విద్యా అభివృద్ధి కోసం నిరంతర కృషి అనిర్వచనీయం కన్నె బేబీ ద్వారా డాక్టర్ అంబేత్కర్ గురుకులం,ట్రైబల్ వెల్ఫర్ గురుకులం,కేజీబీవీ గురుకులం, ఏపీ మోడల్ స్కూల్స్ వంటి పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థినీ విద్యార్థులను చేర్పించి డెవలప్మెంట్ ఆర్గనైజర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించి తద్వారా తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లల్ని వివిధ రకాలైన గురుకుల పాఠశాలకు అప్లై చేయించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఏరియా కోర్డినేటర్ సౌందర్య పాల్గొన్నారు

# స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డుగా విజయవాడ 60వ వార్డు కు ద్వితీయ ర్యాంక్ రాష్ట్రస్థాయిలో 31 వ వార్డుకు బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టేట్ గా అవార్డు ఢిల్లీలో అవార్డు అందుకున్న వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థకు మరో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్--2026లో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 60వ వార్డు జాతీయ స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డుగా ద్వితీయ ర్యాంక్, రాష్ట్రస్థాయిలో 31వ వార్డుకు స్టేట్ బెస్ట్ పెర్ఫార్మింగ్ అవార్డ్ సాధించింది.జాతీయ స్వచ్ఛ వాయు దివస్ సందర్భంగా సోమవారం ఉదయం న్యూఢిల్లీలోని పర్యావరణ భవన్‌లో గల గంగా ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, రాష్ట్ర మంత్రి కృతి వర్ధన్ సింగ్, కార్యదర్శి తన్మయ్ కుమార్ చేతుల మీదుగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రతినిధులు 60వ వార్డుకు సంబంధించిన జాతీయ స్థాయి బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డు అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా రూ.30 లక్షల నగదు బహుమతి అందుకున్నారు.ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి గుర్తింపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, సీడీఎంఏ పి .సంపత్ కుమార్ గార్ల మార్గదర్శకత్వంతో పాటు ప్రజా ప్రతినిధులు, విజయవాడ నగర ప్రజలు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, మీడియా అందించిన సహకారంతోనే సాధ్యమైందని కమిషనర్ తెలిపారు.నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ లక్ష్యాలకు అనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థ 60వ వార్డులో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల సమర్థ నిర్వహణ, వాయు కాలుష్య నియంత్రణ, పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పలు కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోందన్నారు. 60వ వార్డులోని =వసబషెవ, =వషెఎష్రీవ జవత్‌తీవ ద్వారా వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ద్వారా వ్యర్థాలను శాస్త్రీయంగా వేరు చేసి, పునర్వినియోగం, రీసైక్లింగ్‌కు అనువైన పదార్థాలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తున్నామని వివరించారు.అదేవిధంగా నిర్మాణ వ్యర్థాలను వినియోగించి ఇటుకల తయారీ, విండ్రో కంపోస్టింగ్ ద్వారా సేంద్రియ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం, వ్యర్థాల నుంచి సంపద సృష్టించే విధానాలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టామని కమిషనర్ తెలిపారు. వాయు కాలుష్య నియంత్రణలో భాగంగా డస్ట్ ఫ్రీ రోడ్ల లక్ష్యంతో ఎండ్-టు-ఎండ్ రోడ్ల అభివృద్ధి, రహదారుల పరిశుభ్రత, దుమ్ము నియంత్రణ చర్యలను చేపట్టినట్లు తెలిపారు. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మియావాకి విధానంలో మినీ ఫారెస్టుల ఏర్పాటు, మొక్కల పెంపకం, పర్యావరణ హితమైన వాతావరణాన్ని సృష్టించే చర్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో వాహన కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలి అందించేందుకు నగరపాలక సంస్థ కృషి చేస్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వ్యర్థాలను వేరు చేయడం, పునర్వినియోగం, రీసైక్లింగ్, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, పచ్చదనం పెంపు, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ సమష్టి చర్యల ఫలితంగానే స్వచ్ఛ వాయు సర్వేక్షణ్--2026లో 200 మార్కులకు గాను 190 మార్కులు సాధించి 60వ వార్డు జాతీయ స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డుగా ద్వితీయ ర్యాంక్ సాధించిందని కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడించారు.స్వచ్ఛ వాయు సర్వేక్షణ్--2026లో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 31వ వార్డు రాష్ట్ర స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డుగా అవార్డు సాధించడం మరో విశేషమని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.31వ వార్డు 200 మార్కులకు గాను 200 మార్కులు సాధించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. ఈ సందర్భంగా 31వ వార్డుకు రాష్ట్ర స్థాయి బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డు అవార్డుతో పాటు రూ.15 లక్షల నగదు బహుమతి లభించిందని పేర్కొన్నారు.31వ వార్డులో పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలు ఈ అవార్డు సాధించడంలో కీలకంగా నిలిచాయని కమిషనర్ తెలిపారు.ముఖ్యంగా వర్మీ కంపోస్టింగ్ విధానం ద్వారా సేంద్రియ వ్యర్థాల సమర్థ నిర్వహణ, క్రిమిటోరియంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలు, ఏలూరు కెనాల్ బండ్‌పై అభివృద్ధి చేసిన పచ్చదనం, అలాగే పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్ వంటి కార్యక్రమాలు 31వ వార్డుకు అవార్డు దక్కేలా చేసిన ముఖ్యమైన అంశాల్లో భాగమని కమిషనర్ వివరించారు.పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ఈ అవార్డు ఒక గుర్తింపుగా నిలుస్తుందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, విజయవాడ నగర ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు కమిషనర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ విజయవాడను మరింత స్వచ్ఛమైన, పచ్చని, కాలుష్యరహిత, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రమించాలి

జంగం రెడ్డి అంకాలు రెడ్డి



పెద్దవడుగూరు సెప్టెంబర్ 07 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసినప్పుడే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సీనియర్ నాయకత్వం బలోపేతమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు జంగం రెడ్డి అంకాలు రెడ్డి స్పష్టం చేశారు. పెద్దవడుగూరు మండల అధ్యక్షుడు దేవన రమేష్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అభ్యర్థులు, నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అంకాలు రెడ్డి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టి విజయదుందుభి మోగించేందుకు కార్యకర్తలు శ్రమించాలని కోరారు. ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ప్రచార సరళి, కార్యచరణపై ఆయన నాయకులకు, కార్యకర్తలకు సూచనలు చేశారు.ఈ భేటీలో ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి సి. రంగనాథ రెడ్డి, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జి టీ. తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు సింగరి లక్ష్మీనారాయణ, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి, సీనియర్ నాయకులు ఎం. రామాంజనేయులు పాల్గొన్నారు. వీరితో పాటు ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, హరి, కోశాధికారి రామకృష్ణ, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## అర్హులందరికీ పెన్షన్లు : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, సెప్టెంబర్ 07, నేటి శుభోదయ ::: ఆర్థికంగా భారం అయినప్పటికీ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వడానికి సంకల్పించిందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సోమవారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. దీనిపై ఏలూరు ఎంపీ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ట్రాన్స్ జెండర్ వర్గాల్లో అర్హత ఉన్న వారంతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీ కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న దాదాపు 63 లక్షల మంది పెన్షన్ దారులకు నెలకు 2,693 కోట్లు ఖర్చు అవుతుందన్న ఎంపీ, ఒక్క ఏలూరు జిల్లాలోనే ప్రతినెలా 2.53 లక్షల మందికి 111.60 కోట్ల పెన్షన్ల పంపిణీ జరుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా గత 26 నెలల్లో కేవలం పెన్షన్ల కోసం 73,507 కోట్లు ఖర్చు చేసిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. పెన్షన్ల రూపంలో వివిధ వర్గాలకు చెందిన పేదలకు 4 వేల నుంచి 15 వేల వరకూ ఆర్థిక సాయం అందుతోందన్నారు. అర్హులైన పేదలకు వచ్చే నెల నుంచే కొత్త పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించినదన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల"కోసం ఆయా కేటగిరీల్లో అర్హత ఉన్న వారంతా సెప్టెంబర్ 16లోపు తమ ధృవీకరణ పత్రాలతో స్వర్ణ గ్రామ/ వార్డు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం రెండు కళ్ళుగా పేదల కోసం పనిచేస్తున్న ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు నిరంతరం మద్దతుగా నిలవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

## విద్యార్థులను చంపేస్తా అని బెదిరించిన వార్డెన్



చింతూరు, సెప్టెంబర్ 7, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా చింతూరు మండలంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం వార్డెన్ విద్యార్థులను చితకబాది చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. వసతి గృహంలో ఓ విద్యార్థి కి సంబంధించి 250 పోవడం జరిగింది. ఈ దొంగతనాన్ని జీవనబాబు,శ్రీ చరణ్ లు దొంగిలించామని ఒప్పుకోవాలంటూ వార్డెన్ తాతాజీ చిన్నారులను హింసించాడు. దీంతో భయందోళనకు గురైన చిన్నారులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సోమవారం తల్లిదండ్రులు వసతి గృహానికి చేరుకొని చిన్నారులతో మాట్లాడారు. దొంగతనం చేయకపోయినా చేశామంటూ ఒప్పుకోలంటూ తమను చితకబాదుతున్నారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల పై వార్డెన్ చర్యలు హేయమని తల్లిదండ్రులు ఆగ్రహించారు.విద్యార్థుల పై వార్డెన్ ఈ విధంగా హింసించడం బాధాకరమని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యత ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):-వైసిపి హయాంలో ఆగిన అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.తూర్పులోని 10వ డివిజన్ మారుతి కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం సోమవారం ఉదయం జరిగింది. ఎంపీ కేసినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంతో పాటుగా తూర్పు నియోజకవర్గం లో కూడా అభివృద్ధి మొదలైందని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో ఏ విధమైన అభివృద్ధి పనులు చేపట్టకపోగా, టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా నిలిపివేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుంచి నిధులను మంజూరు చేయించుకుని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తూర్పు లో అన్ని రహదారులను ఇప్పటికే అభివృద్ధి చేశామని, మిగిలిన సౌకర్యాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. తూర్పు ఎమ్మెల్యే గద్దె నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారని, తాను కూడా ఆయన బాటల్లో నడుస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నానని చెప్పారు. గద్దె రామ మోహన్ మాట్లాడుతూ డివిజన్ లో కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకొని ప్రారంభించుకోవడం అభినందనీయమ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రధాన సమస్యలు అన్నీ పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, కొన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకొని ఆ సమస్యలను కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారానికి ఎంపీ శివనాథ్ కూడా తనకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవినేని అపర్ణ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, కంఠమనేని హరిబాబు, వల్లభనేని మోహనరావు, జాస్తి పూర్ణచంద్రరావు, మండవ నాగేశ్వర రావు, కెబిజి తిలక్, జే.వెంకట్రావు,అక్కినేని అంజనా దేవి, డాక్టర్ గురుప్రసాద్, ఫిరోజ్, మన్నె జయప్రకాష్, జగన్మోహన్ రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ప్రతినెలా సొంత పెన్షన్ లు అందజేస్తున్న బొండా రవితేజ



విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):- మొగల్రాజపురంలోని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నివాసం వద్ద సోమవారం 25వ డివిజన్‌కు చెందిన వికలాంగులు హరిణి, ఎ. నరసింహారావులకు ప్రతినెలా అందిస్తున్న సొంత పెన్షన్‌ను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ అందజేశారు.ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలు, వికలాంగులకు అండగా నిలవడం తమ కుటుంబం ఎప్పుడూ బాధ్యతగా భావిస్తుందని తెలిపారు. ఎ. హరిణికి నెలకు 4,000, ఎ. నరసింహారావుకు నెలకు 4,000 చొప్పున సొంత పెన్షన్ అందిస్తున్నామని పేర్కొన్నారు.అవసరంలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ, వారి కష్టాల్లో తోడుగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని అన్నారు. పేద ప్రజల జీవితాల్లో భరోసా కల్పించేందుకు తమ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రవితేజ తెలిపారు.ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపి, దొంగర ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఈ నెల 7 నుంచి 16 వరకు కొత్త పెన్షన్లకు దరఖాస్తులు.

## అర్హత ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

: ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):-బిఆర్ టిఎస్ రోడ్డు లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం లో సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొండా ఉమా మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 7 నుంచి 16వ తేదీ వరకు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం, ఆన్‌లైన్ నమోదు, వ-ఖ్‌జ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు.అనంతరం ఈ నెల 17 నుంచి 21 వరకు అర్హత పరిశీలన, భౌతిక ధృవీకరణ, సంబంధిత శాఖల ద్వారా ధ్రువీకరణ చేపడతారని, ఈ నెల 22 నుంచి 24 వరకు అర్హతపై తుది పరిశీలన, నిర్ణయం, అర్హులైన దరఖాస్తుల సిఫార్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 25, 26 తేదీల్లో బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వ ఆమోద ప్రక్రియ ఉంటుందని ఎమ్మెల్యే ఉమా తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కొత్త పెన్షన్‌కు అర్హత ఉన్న వారు ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దు. ఈ నెల 7 నుంచి 16వ తేదీ లోపు తమ సమీప సచివాలయం లో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోని వ-ఖ్‌జ చేపించుకోవాలని తెలిపారు.ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు కూడా జుఖ్‌జ చేయించుకుని దరఖాస్తులు అప్డేట్ చేసుకోవలసినదిగా సూచించారు, దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రైస్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు తమ పెన్షన్ కేటగిరీకి అవసరమైన సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు.వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, డప్పు కళాకారులు, సంప్రదాయ చెప్పుల తయారీదారులు, ట్యాడీ ట్యాపర్లు, ట్రాన్స్‌జెండర్ తదితర కేటగిరీలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు."పేద, బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వం నిర్దేశించిన విధానంలో చర్యలు కొనసాగుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని బొండా ఉమా పేర్కొన్నారు.

## శ్రీ భద్రావతి సమేత భావనాఋషి కల్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి



విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):-మల్లికార్జునపేటలో జై పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ భద్రావతి సమేత భావనాఋషి కల్యాణ మండపం ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వెల్లంపల్లి ప్రారంభించి, భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు.?ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా సకల సదుపాయాలతో కల్యాణ మండపాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. శుభకార్యాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం స్థానికులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. భావనాఋషి స్వామి వారి దివ్య ఆశీస్సులతో పద్మశాలి సమాజం, నగర ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పవిత్ర కార్యాన్ని విజయవంతంగా పూర్తి చేసిన జై పద్మశాలి సేవా సమితి సభ్యులను, స్థానిక కుల బాంధవులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.నిర్వాహకులు వెలంపల్లి ని శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## జర్నలిస్టుల సమస్యలపై దశలవారీ ఉద్యమం

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యా ధరణి మురళి



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబరు 07; నేటి శుభోదయ: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమం చేపట్టనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి విద్యా ధరణి మురళి తెలిపారు. అక్టోబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'కోరికల దినోత్సవం' నిర్వహించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఆదివారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే విస్తృత కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేసినట్లు మురళి తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన జర్నలిస్టు హౌసింగ్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, సుదీర్ఘకాలం జర్నలిజం రంగంలో సేవలందించిన వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఐ.వి. సుబ్బారావు డిమాండ్ చేసినట్లు తెలిపారు. గతంలో అమలులో ఉన్న జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని కోరినట్లు చెప్పారు.విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారి రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని సుబ్బారావు పేర్కొన్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసినట్లు మురళి చెప్పారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చినట్లు తెలిపారు.

## విజయవాడ నగరంలో ఘనంగా స్వచ్ఛ వాయు దివస్ నిర్వహణ



విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మూడు సర్కిళ్లలో స్వచ్ఛ వాయు దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వన్‌టౌన్‌లోని గాంధీజీ మున్సిపల్ స్కూల్, న్యూ రాజరాజేశ్వరిపేటలోని దేవినేని వెంకటరమణ హైస్కూల్, కృష్ణలంకలోని వీఎంఆర్ స్కూల్‌లలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డా. డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణహిత చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. విజయవాడ నగరపాలక సంస్థ పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణకు చేపడుతున్న చర్యలకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్--2026లో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 60వ వార్డు జాతీయ స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డుగా ద్వితీయ ర్యాంక్ సాధించిందని, అలాగే 31వ వార్డు రాష్ట్ర స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మింగ్ వార్డుగా అవార్డు సాధించిందని, విజయవాడ నగరానికి, నగరపాలక సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవార్డులు కేవలం ఒక సంస్థకు లభించిన గుర్తింపు మాత్రమే కాదని, విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి చేస్తున్న సమష్టి కృషికి లభించిన గౌరవమని అన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో కాలుష్య నియంత్రణకు సమష్టి చర్యలు అవసరమని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడం, కాలుష్యాన్ని అధికంగా వెదజల్లే వాహనాల వినియోగాన్ని తగ్గించడం, ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుతమైన పౌరులని పేర్కొన్న ఆయన, విద్యార్థులు తమ నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, కాలుష్యరహితంగా ఉంచేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన పర్యావరణం, సహజ వనరులను అందించాలంటే ఇప్పటి నుంచే పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎలక్ట్రిక్ బైకులు, సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మూడు సర్కిళ్ల కార్యాలయాల్లోనూ జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ వాయు దివస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాయు కాలుష్యానికి కారణాలు, దాని ప్రభావాలు, కాలుష్య నియంత్రణ చర్యలు, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జోనల్ కమిషనర్లు కే. ప్రభుదాస్, కె. షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇన్‌చార్జ్) డా. గోపాల నాయక్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుకు శాశ్వత పరిష్కారం అందించాలి




విజయవాడ, సెప్టెంబర్ 7 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డా. డి. చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా శాశ్వత పరిష్కారం చూపాలని అదనపు కమిషనర్ అన్నారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కార వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల వేదికలో మొత్తం 13 ఫిర్యాదులు అందాయి. పట్టణ ప్రణాళిక శాఖకు 8, ఇంజనీరింగ్ శాఖకు 2, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ, ఎస్టేట్ శాఖలకు ఒక్కొక్క ఫిర్యాదు చొప్పున అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇన్‌చార్జి) డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీరు కె. దుష్యంత్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. రత్నబాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్‌పై బీఎల్ఓలతో సమీక్ష



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 07;నేటి శుభోదయ: మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ)తో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌లో భాగంగా మొత్తం 9,140 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా, ఇప్పటివరకు 6,010 మంది తమ వివరాలను ధ్రువీకరించుకున్నారని తెలిపారు. ఇంకా 3,130 మంది ఓటర్లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో తమకు కేటాయించిన బీఎల్ఓలను సంప్రదించి వివరాల ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్ణీత సమయంలో అవసరమైన పత్రాలు సమర్పించకపోతే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి అర్హ




ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కమిషనర్ కోరారు. సమావేశంలో ఇన్‌చార్జి ఏఈఆర్ఓ డి.ఈ. రాములు నాయక్, ఏఈ రాఘవేంద్రరావు, టీపీఓ నాగేశ్వరరావుతో పాటు బీఎల్ఓలు పాల్గొన్నారు.'పురుషోత్తపట్నం – పుష్కర ఎత్తిపోతల పథకం రైతులకు పరిహారం: కూటమి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు..'

## 'పురుషోత్తపట్నం – పుష్కర ఎత్తిపోతల పథకం రైతులకు పరిహారం

' కూటమి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు.

– బిజెపి సీనియర్ నాయకుడు వీరన్నచౌదరి హర్షం..!



రాజమహేంద్రవరం / సీతానగరం – సెప్టెంబర్ 7, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగింది. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పరిహారం, చట్టబద్ధ వడ్డీ చెల్లింపుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.32.10 కోట్లను మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది. దీనిపై భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, రాజానగరం నియోజకవర్గ మాజీ ఇంచార్జి నీరుకొండ వీరన్నచౌదరి హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. 2017లో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం కోసం సీతానగరం మండలం పురుషోత్తపట్నం, వంగలపూడి, చినకొండేపూడి, నాగంపల్లి రెవెన్యూ పరిధిలో 334 మంది రైతులకు సంబంధించి 206 ఎకరాలు భూసేకరణ చేశారు. అప్పట్లో ఎకరానికి రూ.24 లక్షల నుంచి రూ.28 లక్షల వరకు పరిహారం ఇస్తామని నమ్మబలికి, దౌర్జన్యంగా భూములు తీసుకున్నారని బాధిత రైతులు ఆరోపించారు. దీనిలో నాగంపల్లి రెవెన్యూ భూములకు రూ.24 లక్షలు, మిగిలిన భూములకు రూ.28 లక్షలు ఇస్తామని ప్రకటించారు.

### రైతుల పోరాటం - హైకోర్టు తీర్పు

పరిహారం తక్కువని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని 70 ఎకరాలకు చెందిన 85 మంది రైతులు డిమాండ్ చేయగా, బలవంతంగా భూములు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. తర్వాత 72 ఎకరాలకు సంబంధించి సుమారు వందమంది రైతులు హైకోర్టును ఆశ్రయించగా, 6% వడ్డీతో పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చింది, కానీ రూ.30 కోట్లు పెండింగ్ లో ఉండిపోయింది. 2013 చట్టం అమలు చేయాలంటూ హైకోర్టు జడ్జి శేషసాయి తీర్పు చెప్పారని, దీనితో నాలుగు రెట్ల పరిహారం, ఆర్‌ఆర్ ప్యాకేజీ, కూలీలకు ఆరు నెలల ˆహాలీ, కుటుంబంలో 18 ఏళ్లు నిండిన యువకులకు ఉద్యోగం లేదా రూ.5 లక్షల పరిహారం వంటి ప్రయోజనాలు ఒనగూరతాయని రైతులు తెలిపారు.

### ప్రజాప్రతినిధుల కృషి పై ప్రశంసలు.. కృతజ్ఞతలు..!

ఈ సమస్యల పై బాధిత రైతులతో పాటుగా నేను కూడా నిరసనకు దిగడం జరిగింద వీరన్న చౌదరి గుర్తు చేసుకున్నారు. టీడీపీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పెద్దలతో ఫోన్ లో మాట్లాడి 45 రోజుల్లో పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు నిరసన విరమించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పెండింగ్ ఫైల్ ను కదిలించి రూ.32.10 కోట్లు మంజూరు చేయడంపై స్థానిక పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎంతో చొరవ తీసుకున్నారని వీరన్న చౌదరి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తో కూడా ఎం.పి.పురందేశ్వరి రైతులకు పరిహారం చెల్లించాలని పలుమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారని వీరన్న చౌదరి గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు రైతులకు పరిహారం చెల్లించకుండా అన్యాయం చేశారని, అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు న్యాయం చేయడం గర్వకారణం అన్నారు. ఎట్టకేలకు అందరి సహకారంతో రైతులు విజయం సాధించడం హర్షణీయం మని, ప్రభుత్వం న్యాయం చేసిందని వీరన్న చౌదరి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి లీడర్షిప్ కాంక్లేవ్‌లో
## పాల్గొన్న పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 07 నేటి శుభోదయ: విజయవాడ మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నాయకులు టీడీపీజాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన లీడర్షిప్ కాంక్లేవ్‌లో పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో మంత్రులు సవితమ్మ ,అనితా ,గుమ్మడి సంధ్యారాణి ,మిగతా మహిళా




ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఫోటో దిగారు. అనంతరం ఈ శిక్షణ తరగతుల్లో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం, ప్రజా పాలన, ప్రభుత్వ సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడం, రాబోయే కార్యక్రమాలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రసంగించారు. ఈ లీడర్షిప్ కాంక్లేవ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పొలిట్‌బ్యూరో సభ్యులు, జోనల్ ఇంఛార్జ్‌లు, జిల్లా టీడీపీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాడ సూర్యప్రకాష్‌కు ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్..

హైదరాబాద్ కు చెందిన పొన్నాడకు 2026 – ఆసియా పసిఫిక్' పురస్కారం..

మలేషియాలో ఫెడరేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ ఆసియా అండ్ ది పసిఫిక్ వార్షికోత్సవంలో ప్రదానం..

హైదరాబాద్, సెప్టెంబరు 7, .హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సివిల్, స్ట్రక్చరల్ ఇంజనీర్ పొన్నాడ సూర్యప్రకాష్ కు ప్రతిష్టాత్మక ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ 2026' పురస్కారంతో పాటు గౌరవ ఫెలోషిప్‌ను అందుకున్నారు. మలేషియాలోని శరావాక్ రాష్ట్రం, కుచింగ్‌లోని బోర్నియో కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన 'ఫెడరేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ ఆసియా అండ్ ది పసిఫిక్ 34వ జనరల్ అసెంబ్లీలో ఈ అవార్డులను ప్రధానం చేశారు. ఆసియా- పసిఫిక్ రీజియన్‌లోని 28 సభ్య దేశాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా కౌన్సిల్ సభ్యుడిగా ఉన్న సూర్యప్రకాష్‌ను ఐ ఇ ఐ సంస్థ ఈ అంతర్జాతీయ పురస్కారం కోసం నామినేట్ చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఇంజనీరింగ్ రంగంలో ఆయన అందించిన అత్యుత్తమ సేవలు, సాంకేతిక ఆవిష్కరణలు మరియు వృత్తిపరమైన నాయకత్వానికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్లలా డిన్నర్‌లో సూర్యప్రకాష్ మాట్లాడుతూ 28 దేశాల ప్రతినిధుల సమక్షంలో 'ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ 2026 – ఆసియా పసిఫిక్' పురస్కారం మరియు ఎఫ్ ఇ ఐ ఏ పి గౌరవ ఫెలోషిప్ ను అందుకోవడం నాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు.. ఇది భారతదేశానికి, నన్ను తీర్చిదిద్దిన 'ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ కి మరియు నా సొంత గ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లా 'రాజోలు'కు దక్కిన అరుదైన గౌరవం అని అన్నారు. నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, దేశాన్ని నిర్మించడమే ఇంజనీరింగ్ అని ఐ ఇ ఐ నాకు నేర్పిందన్నారు. ఈ గౌరవాన్ని ఆసియా- పసిఫిక్ రీజియన్‌లోని యువ ఇంజనీర్లకు అంకితం చేస్తున్నాననీ, వాతావరణ మార్పులు, సుస్థిరాభివృద్ధి, గ్రామీణ పునర్నిర్మాణం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు సరిహద్దులకు అతీతంగా మేమంతా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

### ఇంజనీరింగ్ రంగంలో చేసిన అనేక విశిష్ట సేవలు..

జేఎన్‌టీయూ కాకినాడ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్, ఐఐటీ మద్రాస్ నుంచి స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌లో పొన్నాడ సూర్యప్రకాష్ ఎం.ఎస్ పూర్తి చేశారు. 1994లో 'సత్యవాణి ప్రాజెక్ట్స్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్' స్థాపించారు. అలాగే సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించేందుకు 'స్మార్ట్ ఇన్‌ఫ్రా- ఈఎస్‌టీ' ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, ఇప్పటివరకు 10వేల మందికి పైగా ఇంజనీర్లకు మార్గదర్శకత్వం వహించారు. ఎసిసిఇ మాజీ జాతీయ అధ్యక్షుడు, ఇండియన్ బిల్డింగ్స్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కేంద్ర అధ్యక్షుడు, పిఎస్ఐ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ఐ ఇ ఐ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ బోర్డు మాజీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. సుమారు 1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ మౌలిక వసతుల ప్రాజెక్టుల పరిశీలన కమిటీలలో సభ్యుడిగా వ్యవహరించారు. భూకంప ప్రభావిత నిర్మాణాల పటిష్టతను అంచనా వేశారు. నివాస, వాణిజ్య, పారిశ్రామిక సముదాయాలు, మెట్రో రైల్, స్టేడియంలు మరియు వంతెనల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. కమ్యూనికేషన్ టవర్లు, కన్స్ట్రక్షన్ ఎస్‌వోపీలపై పలు పుస్తకాలు రాశారు. ఆయన అభివృద్ధి చేసిన సి ఏ బి ఎఫ్ ఏ డి డి. సాఫ్ట్‌వేర్ 2007లో ఉత్తమ సాఫ్ట్‌వేర్ అవార్డును గెలుచుకుంది. గతంలో ఐ ఇ ఐ ద్వారా నామినేట్ అయి ఈ పురస్కారాన్ని పొందిన లెఫ్టినెంట్ జనరల్ బి.ఎస్. ధలీవాల్, ప్రదీప్ చతుర్వేది, సంజయ్ ప్రభాకర్ లొంధే, ప్రొఫెసర్ డాక్టర్ రఘుపత్రుని భీమారావు వంటి ప్రముఖ భారతీయ ఇంజనీర్ల సరసన సూర్యప్రకాష్ నిలిచారు. పొన్నాడ సూర్యప్రకాష్‌కు ఈ అంతర్జాతీయ పురస్కారం లభించడం పట్ల హైదరాబాద్, తెలంగాణ ఇంజనీరింగ్ వర్గాలు పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను
## నివారించడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం..

చంద్రబాబు పాలనలో అత్యాచారాలు, దాడులు అధికమయ్యాయి.

ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్.

అనంతపురం సెప్టెంబర్ 7, :రాష్ట్రంలోని చీరాలలో గిరిజన మహిళ వృద్ధురాలి పట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ నానా దుర్భాషలాడుతూ అమానవీయంగా వ్యవహరించిన తీరును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగం తీవ్రంగా ఖండిస్తోందని వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం అనంతపురం నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత మహిళా హోం మంత్రిగా ఉన్నాకూడా దళితులు, గిరిజనులపై ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అరాచకాలు అత్యాచారాలు దాడులను నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. తక్షణం చీరాల సర్కిల్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు నాయక్, నగర అధ్యక్షులు గుజ్జల శివయ్య, ఎస్టీ సెల్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి శోభ భాయ్, ఎస్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి గుజ్జుల సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అసమ్మతి నేతలందరూ ఏకమయ్యారు..

రాజకీయం మొదలుపెట్టిన వైకుంఠం..

ఇన్ని రోజులు సహించాం.. ఇప్పుడు మేమెంటో చూపిస్తామంటున్న సీనియర్ నేతలు..

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మొదలైన పితలాటకం..

ఎమ్మెల్యే దగ్గుపాటికి కౌంట్ డౌన్ మొదలైందంటున్న కొందరు టిడిపి నేతలు..

ఆదివారం సమావేశంలో బహిరంగంగానే బయటపడ్డ అసమ్మతి టిడిపి నేతలు..

అనంతపురం సెప్టెంబర్ 7, : అనంతపురం టిడిపిలో అసమ్మతి వాదుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రస్తుత అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటికి టికెట్ కేటాయించినప్పటి నుంచి ఒక్కొక్కరుగా బయటపడుతూనే ఉన్నారు. దగ్గుపాటి తాను గెలవడం కోసం మమ్మల్నందరినీ బాగా వాడుకున్నారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. దానితో అధికారంలో ప్రతిపక్ష పార్టీ నేతల మాదిరి మా పరిస్థితి మారిందని పలువురు అసమ్మతి టిడిపి నేతలు వాపోతున్నారు. అయితే మొన్నటివరకూ ఎమ్మెల్యే దగ్గుపాటికి కుడిబుజంలా ఉన్న గంగారాం కూడా ఇప్పుడు అసమ్మతి వర్గంలో చేరిపోయాడు. అంతే కాకుండా సీనియర్ నేతలు జె ఎల్ మురళీ, రాయల్ మురళీ, దేవర్ల మురళీ లకు రాష్ట్ర స్థాయిలో పదవులను ఆశపెట్టి దాదాపు బలిజ సామాజిక వర్గంతో పాటు అందరి ఓట్లను కొల్లగొట్టారని, తీరా గెలిచిన తర్వాత దాగుపాటి వీరందరికీ మొహం చాటేసినట్లు, కనీసం ఫోన్ కు కూడా అందుబాటులోకి రాకపోవడం, తమకు రాష్ట్ర పదవులు ఇవ్వడంలో అధిష్టానం సుముఖంగా ఉన్నా తమకు అన్ని విధాల ఎమ్మెల్యే దగ్గుపాటి అడ్డుపడుతున్నారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అయితే గతంలో ఓ కార్పొరేషన్ కు చైర్మన్ గా పని చేసిన వ్యక్తిని ఓ సమయంలో దగ్గుపాటి అందరిలో బూతులు తిట్టి, కొట్టేంత పనిచేశాడని, దానితో ఆ నేత దగ్గుపాటికి దూరంగా ఉన్నాడని తెలుస్తోంది. గత శివరాత్రి కి మూడు రోజుల పాటు ఎంతో ఖర్చుతో కూడుకున్న కార్యక్రమాన్ని తన సొంత నిధులతో ఓ కార్పొరేషన్ డైరెక్టర్ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా రాష్ట్ర నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ దైవ కార్యక్రమానికి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి అడ్డుపడ్డాడని వినికిడి. ఈ విషయంలో అధిష్టానం కలుగజేసుకొని ఇద్దరికీ సర్దిచెప్పినట్లు సమాచారం. ఇక మరొక్క మైనారిటీ నేత అయితే పార్టీ ఆఫీస్ ముందు భార్యా పిల్లలతో ధర్నానే నిర్వహించాడు. తనకు ఎన్నికల సమయంలో అనేక రకాల ఆశలు పెట్టీ నాతో పనిచేయించుకున్నాడని, తీరా న్యాయం చేయాలని అడగడానికి వెళితే నీ అంతు చూస్తానని అన్నాడని వాపోయాడు. తనకు ఎమ్మెల్యే దగ్గుపాటి నుంచి ప్రాణహాని ఉందనీ, తనకు ఏమైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత ఎమ్మెల్యే దగ్గుపాటి వహించాల్సిందేనని మీడియా ముందు వాపోయాడు. ఇంకొక సీనియర్ మైనారిటీ నేతకూడా తనకు ఎమ్మెల్యే దగ్గుపాటి అన్యాయం చేశాడని, తనకు అనేక రకాల ఆశలు పెట్టి ఎన్నికలకు ముందు పనిచేయించుకొని, గెలిచిన తర్వాత ఎవరు నువ్వు అన్నాడని సోషల్ మీడియా వేదికగా వాపోయాడు. తనకు జరిగిన అన్యాయం గురించి అధిష్టానంకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, మైనారిటీలను మోసం చేశారని బహిరంగంగానే విమర్శించారు. ఇక మాజీ ఎమ్మెల్యే అయితే ఎమ్మెల్యే దగ్గుపాటి దందాలు, భూ కబ్జాలు, బెదిరింపులు, అక్రమ వ్యాపారాలు చేస్తూ అనంతపురం అర్బన్ ను సర్వనాశనం చేస్తున్నారని ఏకంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు టిడిపి సీనియర్ నాయకులు చాలామంది ఎమ్మెల్యే దగ్గుపాటికి వ్యతిరేకంగా బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గతంలో కూడా అనేక సంఘటనలు ఇందుకు నిదర్శనంగానే కనిపించాయి. అందులో భాగంగానే ఆదివారం జరిగిన ఓ బహిరంగ సభలో అందరూ ఒకటయ్యారు. ఇందులో ఒక సీనియర్ నేత వైకుంఠంకు బహిరంగంగానే క్షమాపణ చెప్పడం, మనమెంటో, మన బలమెంటో చూపించాలని బహిరంగంగానే మాట్లాడిన మాటలు ఇప్పుడు చర్చనీయాంశం అయ్యాయి. అయితే అసలైన రాజకీయం ఇప్పుడు మొదలవుతుందని, ఇన్నిరోజులు ఓపికపట్టాం, ఇక ఓపిక పట్టే ప్రసక్తే లేదని, ఇక మేమందరం కలిస్తే ఎలా ఉంటుందో త్వరలో తెలుస్తుందని వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. అయితే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండడంతో ఈ అసమ్మతి నేతల ప్రభావం అనంతపురం కార్పొరేషన్, పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ ల ఎన్నికలకు పెద్ద అడ్డంకి కానుంది. దీనిని అధిష్టానం ఏవిధంగా తీసుకుంటుందో చూడాలి మరి. ఎవరెన్ని చెప్పినా, ఎవరెన్ని మాట్లాడినా, ఎవరేమి చేసినా ఒకసారి ఎమ్మెల్యే గా గెలిచిన వారిని ఎవరూ ఏమిచేయలేరని, ఓటు వేసేముందు గానీ, పార్టీలు టికెట్ ఇచ్చేటప్పుడు అభ్యర్థుల గురించి పూర్తిగా తెలుసుకొవాలని, ఎవరెన్ని చేసిన ఐదు సంవత్సరాలు ఏమి చేసినా చూస్తూ ఉండాల్సిందేనని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో
## కపాలేశ్వరుని ప్రతిష్ట కార్యక్రమం..

అనంతపురం సెప్టెంబర్ 7, .:అనంతపురం జేఎన్టీయూ రోడ్ లోని కైలాస్ ఘాట్లో తెల్లవారుజామున 3గంటల నుండి 5 గంటల మధ్యలో బ్రహ్మ ముహూర్తం, కర్కాటక లగ్నంలో కపాలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేసినట్లు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కైలాస ఘాటులో దేవాలయం లేనందువలన మరణించిన వారి బంధువులు కలెక్టర్ ఆఫీస్ వద్ద దేవాలయం వరకు వెళ్లాల్సి వస్తోందనీ, ఇది చాలా ఇబ్బందికరంగా ఉండడంతో సమస్యను గుర్తించి కైలాస ఘాట్ కాటికాపర్లతో చర్చించి రవికుమార్ అనే వ్యక్తి కాటికాపరి పర్యవేక్షణలో దేవాలయ నిర్మాణం పూర్తికాగా కాకినాడకు చెందిన శ్రీ పీఠం వ్యవస్థాపకులు గురుదేవులు శ్రీ శ్రీ పరిపూర్ణానంద స్వామి ఆశీర్వాదంతో, ఆయన సూచన మేరకు కపాలేశ్వరుడు అనే నామకరణం చేసి కాశీ నుండి శివలింగాన్ని తెప్పించి ప్రతిష్టించేయమన్నారు.

ఈ శివలింగం కొరకు ప్రతిష్ట కొరకు దాదాపు లక్ష 6 వేల రూపాయలను తన మాతృమూర్తి ఆర్థిక సాయం అందించారని, ఈ శివలింగం బ్రహ్మసూత్రంతో ఉండడం విశేషం అని అన్నారు. అందులోనూ పరమేశ్వరి నివాసమైన స్మశానంలో ఈ దేవాలయం ఉండడం ఎంతో విశేషమని అన్నారు. ఇకనుంచి ప్రతి మాస శివరాత్రికి ఇక్కడ రుద్రాభిషేకం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ ప్రతిష్ట కార్యక్రమం దేవరకొండ బాలాజీ శర్మ పర్యవేక్షణలో చిన్మయ మిషన్ ఇంచార్జ్ స్వామి ఆత్మవిధానం సరస్వతి చేతుల మీదుగా శివలింగ ప్రతిష్ట గోపురం కలశం ప్రతిష్ట కార్యక్రమాలు సోమవారం జరిగాయి. అనంతరం నారాయణ సేవ నిర్వహించారు. ఈ దేవాలయం నిర్మాణానికి రవికుమార్, కుల్లాయప్ప, సుబ్బు, ధనుష్ తదితరులు ఆర్థిక సహాయం అందించారు.

నేటి శుభోదయ

మంగళవారం - 08 - సెప్టెంబర్ - 2026

# ఏఐపై అంబానీ ఫోకస్

## రిలయన్స్ ముసాయిదా మేనిఫెస్టో ఆవిష్కరణ
## ఉద్యోగుల ఉత్పాదకత పది రెట్లు పెంపు లక్ష్యం
## సమాజ శ్రేయస్సుపైనా ద ృష్టి

న్యూఢిల్లీ: ఆయిల్ నుంచి రిటైల్, టెలికం వరకు వివిధ రంగాల్లో విస్త ృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రాబోయే రోజుల్లో అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ దిగ్గజంగా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పది రెట్లు సానుకూల ప్రభావం చూపేలా వ్యవహరించాలని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా, కంపెనీ ఏఐ మేనిఫెస్టోను రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మంగళవారం ఆవిష్కరించారు. 'మానవ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక పురోగతి'గా క ృత్రిమ మేధను ఈ సందరరేగా అభివరి?ంచారు. దేశీయంగా డిజిటల్ పరివర్తనకు సారథ్యం వహించిన విధంగానే ఏఐ విప్లవానికి కూడా నేత ృత్వం వహించాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. భద్రత, విశ్వసనీయత, జవాబుదారీతనం హామీతో ప్రతి భారతీయునికి అతి తక్కువ వ్యయాలతో ఏఐని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 'అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ కంపెనీగా మారే దిశగా రిలయన్స్ ముందుకు సాగుతోంది. రిలయన్స్ ఏఐ ముసాయిదా మేనిఫెస్టోను సిద్ధం చేసుకున్నాం. కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఇది గైడ్‌గా పనిచేస్తుంది' అని అంబానీ పేర్కొన్నారు.

### ఐడియాలకు ఆహ్వానం..

టెలికం, రిటైల్, ఎనర్జీ, మెటీరియల్స్, లైఫ్ సైన్సెస్, ఆర్థిక సేవలు, మీడియా తదితర వ్యాపార విభాగాలతో పాటు దాత ృత్వ కార్యకలాపాలవ్యాప్తంగా ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే ఐడియాలు ఇవ్వాలని ఉద్యోగులను అంబానీ కోరారు. జనవరి 10 నుంచి 26 వరకు కొత్త ఆలోచనలను తెలియజేయాలని సూచించారు. ఏఐ హార్డ్‌వేర్, రోబోటిక్స్‌లాంటి వాటితో సమర్థత, సుస్థిరత, సాంకేతిక స్వావలంబనను సాధించేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

### మేనిఫెస్టో ఇలా..

మేనిఫెస్టో మొదటి భాగంలో అంతర్గత పరివర్తన, ఏఐని టెక్నాలజీ ప్రాజెక్టుగా కాకుండా కొత్త పని విధానంగా పరిగణించే అంశాలను చేర్చారు. రెండో భాగంలో దేశీయంగా ఏఐ పరివర్తనకు తోడ్పడే విజన్‌ని పొందుపర్చారు. కొనుగోళ్ల నుంచి చెల్లింపుల వరకు, నియామకాల నుంచి రిటైర్మెంట్ల వరకు, ప్లాంటు నుంచి పోర్టు వరకు కీలకమైన విధుల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించే విధంగా, నిర?యాల ప్రక్రియకు తోడ్పడేలా సంస్థవ్యాప్తంగా ఏఐతో పని విధానాల్లో మార్పులను తొలి భాగంలో ప్రస్తావించారు. డేటా, సమన్వయం, భద్రత, వివిధ వ్యాపారాలవ్యాప్తంగా పర్యవేక్షణ మొదలైన వాటన్నింటికీ ప్రమాణాలు నిర్దేశించేలా పన్నెండు అంచెల డిజిటల్ ఫంక్షనల్ కోర్ (డీఎఫ్‌సీ) ఉంటుంది. తమ వ్యాపారాలు, దాత ృత్వ కార్యకలాపాల ద్వారా ఏఐ ఆధారిత భారతదేశ పరివర్తనకి తోడ్పడాలనే రిలయన్స్ ఆకాంక్షలను ప్రతిఫలించేలా రెండో భాగం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమ్మిళిత ఆర్థిక సర్వీసులు మొదలైన వాటిల్లో ఏఐ దన్నుతో కొత్త సొల్యూషన్స్, కొత్త మెటీరియల్స్‌ను కనుగొనేందుకు అపార అవకాశాలు ఉన్నాయని అంబానీ చెప్పారు




# సోషల్ మీడియా వినియోగం.. ఇండియన్ ఆర్మీ కొత్త రూల్స్!

భారత సైన్యం.. తమ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగంపై ఉన్న నిబంధనలను పాక్షికంగా సవరించింది. గతంలో ఉన్న కఠినమైన నిషేధాలను సడలిస్తూ, ఎంపిక చేసిన కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో నిష్క్రియాత్మక భాగస్వామ్యాన్ని అనుమతిస్తూ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ (డీజీఎంఐ) రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

### ఏమిటీ నిష్క్రియాత్మక భాగస్వామ్యం?

కొత్త విధానం ప్రకారం.. సైనిక సిబ్బంది ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌లను సమాచారం తెలుసుకోవడానికి లేదా కంటెంట్‌ను చూడటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. అయితే.. ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఎటువంటి యాక్టివ్ ఎంగేజ్‌మెంట్ ఉండకూడదు. అంటే..

పోస్ట్‌లు పెట్టడం, ఫొటోలు అప్‌లోడ్ చేయడం చేయకూడదు.

### ఇతరుల పోస్టులపై వ్యాఖ్యానించడం నిషేధం.

లైక్ చేయడం, షేర్ చేయడం లేదా పోస్టులకు రియాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు.

డైరెక్ట్ మెసేజ్‌లు పంపడంపై కూడా నిషేధం కొనసాగుతుంది.

### ఇన్‌స్టాగ్రామ్‌కు అధికారిక అనుమతి

ఈ అప్‌డేట్‌లో భాగంగా ఇన్‌స్టాగ్రామ్‌ను అధికారికంగా.. 'పరిమిత వినియోగ' సోషల్ మీడియా జాబితాలో చేర్చారు. కేవలం నిఘా, సమాచార సేకరణ ప్రయోజనాల కోసం మాత్రమే దీన్ని వాడాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకోవడానికి వీల్లేదని ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి.

### కమ్యూనికేషన్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫామ్‌లు

వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్కైప్ యాప్‌లను సాధారణ స్థాయి సమాచార మార్పిడికి ఉపయోగించవచ్చు. అయితే, గ్రహీత ఎవరో కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే కమ్యూనికేట్ చేయాలి. దీనికి పూర్తి బాధ్యత సదరు సిబ్బందిదే. లింక్డ్ఇన్ వ ృత్తిపరమైన అవసరాల కోసం, అంటే రెజ్యూమ్‌లు అప్‌లోడ్ చేయడం లేదా ఉద్యోగ సమాచారం కోరడం వంటి పనులకు మాత్రమే దీన్ని అనుమతిస్తారు. యూట్యూబ్, కోరా వీటిని కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మాత్రమే వాడాలి.




### కఠినమైన హెచ్చరికలు

సౌలభ్యాలను కల్పిస్తూనే సైన్యం కొన్ని అంశాలపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. క్రాక్డ్ సాఫ్ట్‌వేర్‌లు, ఉచిత మూవీ పోర్టల్స్, టొరెంట్, వెబ్ ప్రాక్సీలు, వీపీఎన్ సర్వీలకు వాడకూడదు. చాట్ రూమ్‌లు, ఫైల్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ల జోలికి వెళ్లవద్దని సూచించింది. క్లౌడ్ ఆధారిత డేటా సేవల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

### 2020లో 89 యాప్‌లపై నిషేధం

జులై 2020లో చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, సైబర్ భద్రతా ముప్పుల నేపథ్యంలో.. భారత సైన్యం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 యాప్‌లను తక్షణమే తొలగించాలని తన సిబ్బందిని ఆదేశించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 59 చైనా యాప్‌లు కూడా ఉన్నాయి. తాజా సవరణలు సైనిక భద్రతను కాపాడుతూనే మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి కొంత వెసులుబాటు కల్పించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

# ఆనె పరిగెతో ఇన్ని లాభాలా!



గమనించవచ్చు. అక్కడి చెంచుల అభిప్రాయం మేరకు ఈ చెట్లు చాలా వరకు కనుమరుగవుతున్నాయి. వీటిని అభివృద్ధి పరిచే అవసరం ఎంతైనా ఉంది.

### ఆనె పరిగె పండు ఉపయోగాలు

పండ్లు తెలుపు రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి. పండులో గుజ్జు కొంత వరకు పిండిగా ఉండి రుచికరంగా ఉండటం వలన చెంచులు ఈ పండ్లను బాగా ఇష్ట పడుతారు. జీవాలు వీటి ఆకులను బాగా ఇష్టపడతాయి. పంటపొలం చుట్టూ తెల్లపరిగె కొమ్మలను కంచెగా వేసుకొని పశువులు ఇతర జంతువుల నుండి పంటను కాపాడుకోవచ్చు. రాలిన పండ్లను ఉడుతలు, కుందేళ్లు ఇతర జంతువులు ఇష్టంగా తింటాయని చెంచులు అన్నారు.

ఈ అడవి పండుకు ఇంగ్లీష్ పేరు: వైల్డ్ జుజుబె. తెలుగు పేర్లు: గొట్టె తీగ, పిండి పరిఘము, ఆనె పరిగె, తెల్ల పరిగె. అస్సామీస్: బిధావో భోగారి, బోన్ బాగరి, బోన్ బొగోరి, డిండవో బోగన్. ఒరియా: తినకోలి. కన్నడ: కట్టిలండల్, బేలహదు, బిళీముళ్ళిహను, కనిక, కొట్ట ముల్లుహణ్ణు.

గుజరాతీ: తోరన్. తమిళం: కట్టిలండల్, తోతరి, తోటన. మలయాళం: జాలి, కొ ట్ట వ ు ు ళ ్ళ, తొడలి, తుటరి, మలంతుటలీ. మరాఠీ: తురన్, తోరణ. హిందీ: చూర్ణ, సూరన్. సంస్కృతం: ఘంటా అని పిలుస్తారు. ప్రాంతాలను బట్టి ఉచ్ఛారణలో కొంత తేడా ఉంటుంది. ఇది జిట్ట రేగు కుటుంబానికి చెందినది. దీనికి కూడా ముండ్లు కురచగా జంటగా కానీ ఒంటరిగా కానీ ఉంటాయి. తెల్ల పరిగె దాదాపు 5--7 మీటర్లు ఎత్తు వరకు పెరుగుతుంది. మానుకు దగ్గరలో వేరే చెట్టు ఉంటే దాని సహాయంతో తీగలా కూడా పెరుగుతుంది. రేగు చెట్టులా ఇది కూడా ఆకులు రాల్చుతుంది. పండ్లు తెల్లగా ఉండి, అడుగు భాగాన కొద్ది నాటి కాషాయం రంగు ఉంటుంది. పండ్లు తెల్లగా ఉన్నందున దీనికి చెంచులు 'తెల్ల పరిగె' లేక ఆనె పరిగె అని పిలుస్తారు. థాయిలాండ్‌లో దీని ఉనికి ఎక్కువగా ఉంది. ఇండియా, చైనా, మయన్మార్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక, బాంగ్లాదేశ్ తదితర దేశాల్లోని ఉష్ణ మండల అడవుల్లో పెరుగుతుంటాయి. భారతదేశంలో మాత్రం ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్, అస్సాం, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్--నికోబార్ దీవుల్లో ఈ చెట్లు ఉన్నాయి. తెలంగాణలోని నల్లమల అడవులలో అక్కడక్కడా ఉన్నాయి. ముఖ్యంగా మల్లాపూర్, కుడిచింత బయలు మొదలగు ప్రాంతాలలో

### తెల్ల పరిగెను

చెంచులు, ఇతరులు అనేక రోగాలను నయం చేయటానికి వాడుతారు. ముఖ్యంగా విరేచనాలు, అల్సర్లు, చర్మ వ్యాధులు, దగ్గు, రక్తపోటు మొదలైన వాటికి వాడతారు. ఈ పండులో ఉన్న ఔషధ, పోషక గుణాలు ఉన్నందు వల్ల పోషక లోపాలను కొంతవరకు అరికట్టవచ్చు. ఆ పండ్లలో కూడా ఇతర పంటల్లో మాదిరిగానే చక్కెర, కొవ్వు, పీచు మొదలైన పదార్థాలు ఉంటాయి. పోషకాల విశ్లేషణ ఈ పట్టికలో పొందుపరిచాం...

పండ్లు: మార్చ్ - ఏప్రిల్ నెలలోకాస్తాయి. 5-7 మీటర్ల ఎత్తు పెరుగుతుంది

# మొక్కజొన్న చొప్పతో జెట్ ఇంధనం!

మొక్కజొన్న కంకుల్ని కోసిన తర్వాత మిగిలే ఎండు చొప్పతో జెట్ విమానాలను నడిపే ఖరీదైన ఇంధనాన్ని రూపొందించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పశ్చమాసియా యుద్ధం ?ర్?రంభమైన తర్వాత విమానయాన ఇంధనం ధర రెట్టింపైంది. విమానయాన సంస్థలు పెట్రోలియంకు ప్రత్యామ్నాయాలను కనుగొని, తమ ఉద్గారాలను తగ్గించుకోవాలని చూస్తున్నాయి. మొక్కజొన్న పంట వ్యర్థాలను ఇంధనంగా మార్చడం దీనికి ఒక గొప్ప ఆరంభం కానుంది. ప్రతి పంట కోత కాలం తర్వాత అమెరికాలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మొక్కజొన్న పొలాలు ఎండిన చొప్ప, ఆకులతో నిండి?ోతాయి. మొక్కజొన్న కంకులను సేకరించిన తర్వాత మిగిలి?ోయే వ్యర్థాలు ఇవి. కొంతమంది రైతులు ఈ చొప్పను జంతువులకు మేతగా వేస్తారు లేదా పంటల మధ్యన ఆచ్ఛాదనగా లేదా సహజ కం?ోస్టు ఎరువుగా తయారు చేసి భూసారాన్ని పెంచటానికి ఉపయోగిస్తారు. కానీ, అమెరికా వంటి దేశాల్లో మొక్కజొన్న వ్యర్థాల్లో చాలా భాగం సరిగ్గా ఉపయోగపడకుండానే మిగిలిపోతోంది. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్‌ఐ) తాజా పరిశోధన ప్రకారం.. విమానయాన రంగంలో ఉద్గారాలను తగ్గించటం అత్యంత క్లిష్టతరమైన పని. అయితే, మొక్కజొన్న వ్యర్థాలను ఈ పని కోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చని తేలింది. మొక్కజొన్న చొప్ప నుంచి జెట్ ఇంధనాన్ని తయారు చేయటం ద్వారా ఈ ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను వాతావరణ మార్పులకు దోహదపడకుండా తీర్చవచ్చు. ఇరాన్‌పై యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి మూసివేతతో ముడి చమురుతో తయారయ్యే సాంప్రదాయ జెట్ ఇంధనం ధర ప్రపంచవ్యాప్తంగా ఇటీవల రెట్టింపు అయ్యింది. కానీ, ప్రపంచ ఉద్గారాల్లో 2.4% కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోలియం జెట్ ఇంధనానికి ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేసే కృషి ఈ యుద్ధానికి ముందే మొదలైంది. విమాన ప్రయాణానికి డిమాండ్ పెరిగేకొద్దీ, 2050 నాటికి ఈ ఇంధన కాలుష్యం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా.

### చొప్పతో 10% జెట్ ఇంధనం

మొక్కజొన్న చొప్ప వ్యర్థాలతో జెట్ ఇంధనం తయారీ ప్రక్రియ మనుషులకూ, పర్యావరణానికీ కూడా మేలు చేసే ఒక మెరుగైన ప్రత్యామ్నాయం అని డబ్ల్యూఆర్‌ఐ పరిశోధనలో తేలింది. నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి పొలాల్లోనే వదిలివేయాల్సిన భాగాన్ని మినహాయించిన తర్వాత, అమెరికాలో ప్రతి సంవత్సరం 9 కోట్ల టన్నుల మొక్కజొన్న చొప్ప అందుబాటులో ఉంటుందని అంచనా. ఇది 300 కోట్ల గ్యాలన్ల నిజమైన సుస్థిర ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి సరిపోతుంది. ఈ మొత్తం అమెరికా వైమానిక ఇంధన కాలుష్యాన్ని 75% తగ్గింపునకు దోహదపడుతుంది. అంతేకాకుండా, అమెరికా జెట్ ఇంధన అవసరతను 10 శాతం వరకూ తీరుస్తుంది. ప్రస్తుతం అమెరికాలో మొక్కజొన్న ఇథనాల్‌ను జెట్ ఇంధనంగా మార్చుతున్నారు. ఈ పనికి స్వస్తి చెప్పటం ద్వారా ఆహార ధాన్యాలను ఇంధనానికి వాడటం మానుకోవచ్చు. దీని వలన కలిగే ప్రయోజనం కేవలం వాతావరణానికి మాత్రమే పరిమితం కాదు. మొక్కజొన్న చొప్ప ఇంధనోత్పత్తి అనేక ఉద్యోగాలను, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. డబ్ల్యూఆర్‌ఐ పరిశోధన ప్రకారం, సంవత్సరానికి 300 కోట్ల గ్యాలన్ల మొక్కజొన్న చొప్పతో వైమానిక ఇంధనం ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల 99 వేల నుంచి 2.14 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చు. సంబంధిత ఆర్థిక కార్యకలా?లు వేలాది కోట్ల డాలర్ల పన్ను రాబడి అదనంగా చేకూరుతుందని అంచనా.

### ప్రాథమిక దశలో పరిశోధనలు

మొక్కజొన్న చొప్పను జెట్ ఇంధనంగా మార్చే సాంకేతికతలపై పరిశోధనలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. సాంప్రదాయ జెట్ ఇంధనాలతో ధరల పరంగా ఈ ప్రత్యామ్నాయ ఇంధనం ఇంతకుముందు వరకు ?ోటీపడలేక?ోవడం కూడా ఇందుకు ఓ కారణం. కానీ ఇరాన్‌పై యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ సంఘర్షణల కారణంగా సాంప్రదాయ ఇంధన ధరలు భారీగా పెరగడంతో ఈ అంతరం తగ్గుతోంది. దీనివల్ల కొత్త రకాల విమానయాన ఇంధనోత్పత్తి రంగం పెట్టుబడిదారులకు, విమానయాన సంస్థలకు మరింత ఆకర్షణీయంగా మారుతోంది. పరిశోధన, అభివృద్ధికి విధానపరమైన మద్దతు, విస్తరణ ప్రోత్సాహకాలు లేకుండా మొక్కజొన్న చొప్పతో ఇంధనం ఉత్పత్తి సాంకేతికతల అభివృద్ధి యజ్ఞం నెరవేరదు. డబ్ల్యూఆర్‌ఐ పరిశోధన ప్రకారం, అన్ని సమస్యలకు ఒకే పరిష్కారంగా పనిచేసే సాంకేతికత అంటూ ఏదీ లేదు. దానికి బదులుగా, ఏ సాంకేతికతలకు అత్యధిక సామర్థ్యం ఉందో అర్థం చేసుకోవడానికి, విభిన్న రకాల సాంకేతికతల పరిశోధన, అభివృద్ధికి విధానాల మద్దతు ఇవ్వాలి. మొక్కజొన్న చొప్ప అమెరికాలో అత్యంత సవృద్ధిగా లభించే వ్యవసాయ వ్యర్థం. చొప్ప ఆధారిత విమానయాన ఇంధనోత్పత్తి పరిశ్రమ మన ఇంధన భద్రతకు దోహదపడటంతో పాటు, విమానయాన ఉద్గారాలను తగ్గించి, మొక్కజొన్న ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చెయ్యగలదని నిపుణులు భావిస్తున్నారు.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .